| Published Date: | 13 Jun 2025 | Publication: | Sakshi (Telugu) [Hyderabad] |
|---|---|---|---|
| Journalist: | Bureau | Page No: | 22 |
| Circulation: | 138,853 | | |

# శ్రీరామ్ గ్రూప్ వెల్త్ సేవలు

## సన్లామ్ గ్రూప్‌తో కలసి జాయింట్ వెంచర్




**న్యూఢిల్లీ:** శ్రీరామ్ గ్రూప్ సంపద నిర్వహణ (వెల్త్ మేనేజ్‌మెంట్) సేవల్లోకి ఎంట్రీ ఇచ్చింది. దక్షిణాఫ్రికాకు చెందిన సన్లామ్ గ్రూప్‌తో కలసి 50:50 వాటాతో 'శ్రీరామ్ వెల్త్' కంపెనీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. అంతేకాదు మొదటి ఐదేళ్లలోనే రూ.50,000 కోట్ల నిర్వహణ ఆస్తులను సాధించాలన్న లక్ష్యాన్ని ప్రకటించింది. తొలుత టాప్ 10 పట్టణాల్లో సేవలు ఆరంభించి, వచ్చే ఏడాది కల్లా 20 పట్టణాలకు విస్తరించనున్నట్టు తెలిపింది. ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోని అవకాశాలను సొంతం చేసుకోవడంపై దృష్టి సారిస్తామని.. వచ్చే ఐదేళ్లలో 500 మంది వెల్త్ నిపుణులను నియమించుకుంటామని ప్రకటించింది. రూ.10లక్షల నుంచి రూ.2 కోట్ల శ్రేణిలో క్లయింట్లతోపాటు, రూ.2–25 కోట్ల ధనవంతులు, రూ.25 కోట్లపై పైబడి అధిక ధనవంతులపై దృష్టి సారిస్తామని వివరించింది. వెల్త్ మేనేజ్‌మెంట్, రుణాలు, ప్రొటెక్షన్ (బీమా రక్షణ), అంతర్జాతీయంగా పెట్టుబడి అవకాశాలు, వారసత్వ బదిలీ సేవలను ఏఐ ఆధారితంగా అందించనున్నట్టు తెలిపింది. సన్లామ్ గ్రూప్ 31 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున భారత్ వెలుపల పెట్టుబడి అవకాశాలతోనూ ఉత్పత్తులను అందించనున్నట్టు శ్రీరామ్ వెల్త్ ఎండీ, సీఈవో వికాస్ సాతిజ్ ప్రకటించారు.